క్లుప్తంగా

నియోజకవర్గ సమస్యలపై సీఎం జగన్‌కు వినతి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యలను వివరిస్తున్న జానకిరెడ్డి, నీరజా సుధాకర్

చింతలపూడి : నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందచేసినట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్ బుధవారం చింతలపూడిలో తెలిపారు. మంగళవారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఈమేరకు సమస్యలను వివరించినట్లు చెప్పారు. ముఖ్యంగా బాలుర గురుకుల పాఠశాల, నామవరం రోడ్డు అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించారన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల అవగాహనా ర్యాలీ



యర్రంపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ

చింతలపూడి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం యర్రంపల్లి గ్రామంలో సామాజిక రుగ్మతలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్‌ఎస్‌ఎస్‌లో పనిచేయడమంటే దేశసేవలో పాల్గొనడంతో సమానమని అన్నారు. మద్యం వద్దు, ఆరోగ్యం ముద్దు అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. సర్పంచ్ కొమ్ము ఆగ్నేశ్, ఉప సర్పంచ్ జంగా చెన్నకేశవరెడ్డి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



అంకాలగూడెంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం : విద్యాభివృద్ధికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఎంపీపీ గంజిమాల రామారావు అన్నారు. మండలంలోని అంకాలగూడెం గ్రామంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎంపీపీ రామారావు బుధవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ కడగట్ల గడ్డియ్య, ఎంపీటీసీ పానుగుమాటి జాన్ డేవిడ్ కింగ్, ప్రధాన ఉపాధ్యాయుడు పీడీ కృష్ణమోహన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిగడప రామకృష్ణ, గంటా చినరామయ్య, చిక్కాల దుర్గాప్రసాద్, ఎస్‌కే బాజీ, ఏలేటి చంద్రం, మోపిదేవి వాసు, గంటా రాంబాబు, గంటా శంకరం పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



వెంకటరావు కుటుంబసభ్యులకు వైఎస్సార్ బీమా సొమ్మును అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : బాట గంగనమ్మ లేఔట్ కాలనీకి చెందిన కన్నూరి వెంకటరావు మృతిచెందడంతో అతని కుటుంబ సభ్యులకు బుధవారం వైఎస్సార్ బీమా సొమ్ములు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్ సంకు సురేష్, ఉగ్గం ప్రసాద్‌ల చేతుల మీదుగా మట్టి ఖర్చులు కింద వైఎస్సార్ బీమా రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి ఖర్చులు కింద వెంకటరావు కుటుంబానికి బీమా సొమ్ములు అందజేశామని, మిగిలిన బీమా సొమ్ము త్వరలో అందజేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, పెసరగంటి త్రిమూర్తులు, షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

బుట్టాయగూడెం : విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీఏవీ ప్రిన్సిపాల్ చిదానంద్ అన్నారు. బుట్టాయగూడెం భవిత దివ్యాంగుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిదానంద్ మాట్లాడుతూ దివ్యాంగుల తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో, దృఢ సంకల్పంతో పిల్లలను ఓర్పుగా చూసుకుని వారికి మంచి భవిష్యత్‌ను అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్వీట్ బాక్స్‌లు, అందజేశారు. మండల పరిషత్ మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, ఎస్‌జీటీ సంధ్య, భవిత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు ఆంద్రు సోమరాజు, జి.నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల పంపిణీ

- జంగారెడ్డిగూడెంలో పింఛన్‌లు అందజేసిన చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా
- ద్వారకాతిరుమల పింఛన్ల పంపిణీలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి
- పోలవరంలో పింఛన్లు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెంలో నూతన పింఛన్లను అందజేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా



జీలుగుమిల్లిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



ద్వారకాతిరుమలలో ఫింఛన్ చెక్కును అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి



రాజవరంలో పింఛన్‌లను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి

జంగారెడ్డిగూడెం : అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ అందిస్తోందని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని బుట్టాయగూడెం రోడ్‌లో ఉన్న రాజా రాణి కల్యాణ మండపంలో జంగారెడ్డిగూడెం అర్బన్, రూరల్‌లలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ గతంలో పింఛన్‌లు అంటే పెద్ద ప్రహసనంగా ఉండేదన్నారు. ఎవరైనా పింఛన్ లబ్ధిదారులు చనిపోతేనే కొత్తవారికి పింఛన్ మంజూరయ్యేదన్నారు. అది కూడా జన్మభూమి కమిటీల కనుసన్నల్లోనే జరిగేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ అందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా పింఛన్ పెంచారని, ప్రస్తుతం పెంచిన పింఛన్‌తో లబ్ధిదారులు జనవరి 1 నుంచి రూ. 2,750 పింఛన్ అందుకుంటున్నారన్నారు. దీంతో మింగుడుపడని ప్రతిపక్షాలు పింఛన్లు తొలగిస్తున్నారని అనవసరపు ఆరోపణలు చేస్తుండడం బాధాకరమన్నారు. జంగారెడ్డిగూడెం అర్బన్, రూరల్‌కు సంబంధించి నూతనంగా 409 పింఛన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి సంబంధించి 62 పింఛన్లు మంజూరుకాగా, పట్టణంలోని లబ్ధిదారుల సంఖ్య 4796కు చేరిందన్నారు. మండలంలో నూతన పింఛన్లు 347 మంజూరుకాగా, మొత్తం పింఛన్ లబ్ధిదారులు 8,947కు చేరుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తినలక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, మున్సిపల్ ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, నాయకులు మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, సొసైటీ చైర్మన్ వందనపు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు, మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలలో...

ద్వారకాతిరుమల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు అందజేస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమలలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం కొత్త పింఛన్ల పంపిణీ వారోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి లబ్ధిదారులకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, ఎంపీడీవో ఏవీ సుబ్బరాయన్ తదితరులతో కలసి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కొత్తగా 417 పింఛన్లు మంజూరు కాగా, మొత్తం పింఛన్ల సంఖ్య 9,825 చేరిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్‌ను పెంచుకుంటూపోతూ ఇప్పుడు రూ. 2,750 ఇస్తున్నారన్నారు. అనంతరం ద్వారకాతిరుమలలో ఇటీవల మృతి చెందిన ఏలూరి బాబురావు, రామాయణం శ్రీనివాస్‌ల కుటుంబాలకు వైఎస్సార్ బీమా కింద చెరో రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కుంటం స్వర్ణలత, ఎర్రగొల్ల రజని, పసుపులేటి ఏసుబాబు, బండారు ధనలక్ష్మి, పోల్కంపల్లి అనీల్, దాకారపు బంగారమ్మ, ఎంపీటీసీలు పెద్దిరెడ్డి రమ్యకుసుమ, రుద్ర నాగసూర్యకళ, మానుకొండ కన్నయ్య, ఆకుర్తి సత్యన్నారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ భాషా, సొసైటీ చైర్‌పర్సన్‌లు భోగరాజు చిన్ని, గోపా నాగేశ్వరరావు, గుర్రాల లక్ష్మణ్, చెలికాని బుల్లియ్య, ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, యిమ్మడి నాగు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివ తదితరులున్నారు.

జీలుగుమిల్లిలో...

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు అందజేస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం జీలుగుమిల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన 150 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ల సొమ్ము పెంచుతున్నారన్నారు. ఈ ఏడాది కూడా నూతన సంవత్సరంలో రూ. 2750కు పింఛన్లను పెంచి పంపిణీ చేశారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో కొత్త పింఛన్లు మంజూరు చేయాలంటే ఎవరైనా మృతి చెందితే కానీ వచ్చేవి కావని అన్నారు. అలాగే పింఛన్ల కోసం జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేకానీ మంజూరయ్యేవి కావని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్డ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా ఆసరాలేని నిరుపేదలకు సామాజిక భరోసా కల్పిస్తూ బాధ్యతగా పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన కోరారు.

రూ. 95 లక్షలతో అదనపు తరగతి భవనం ప్రారంభం

మండలంలోని బర్రింకలపాడులో సుమారు రూ. 95 లక్షలతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు బుధవారం ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బర్రింకలపాడు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనాన్ని ఎమ్మెల్యే రుచి చూశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాస్, ఎంపీటీసీ సున్నం సురేష్, సర్పంచ్ ఆర్.రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, గంటసాల గాంధీ, పార్టీ మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు చందా ప్రసాద్, బూరుగు ప్రేమ్‌కుమార్, చిట్టిబొమ్మ శ్రీను, కక్కిరాల రాము, కక్కిరాల చక్రి, బొంతు రవితేజ, ఎంపీడీఓ మంగతాయారు, తహసీల్దార్ ఎలీషా, సీడీపీఓ తులసి, ఏపీఎమ్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

రాజవరంలో...

కొయ్యలగూడెం : పింఛన్ సొమ్ము రూ.3వేల వరకు పెంచుతానని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆ హామీని నిలబెట్టుకుంటూ పింఛన్‌దారులకు సంతోషాన్ని పంచుతున్నారని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి విష్ణు అన్నారు. మండలంలోని రాజవరం పంచాయతీలో సర్పంచ్ యేలేటి చిన తుక్కయ్య అధ్యక్షతన నూతనంగా మంజూరైన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలో నూతనంగా 50 పింఛన్‌లు మంజూరైనట్లు చెప్పారు. ఉప సర్పంచ్ సుబ్బారావు, ఎంపీటీసీ బ్రహ్మయ్య, వార్డు మెంబర్‌లు వీరలక్ష్మి, దుర్గ, నాగలక్ష్మి, ముక్కయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరెడ్డి, గంగరాజు, పెద్ద గంగరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- బర్రింకలపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



బర్రింకలపాడులో ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి) : కులమతాలు, రాజకీయాలు, అవినీతికి తావులేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ నాయకులు, కార్యకర్తలు తలెత్తుకు తిరిగే పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు, మధ్య బర్రింకలపాడు భాస్కరరావు కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాస్, ఎంపీటీసీ సున్నం సురేష్, సర్పంచ్ ఆర్. రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, గంటసాల గాంధీ, పార్టీ మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు చందా ప్రసాద్, బూరుగు ప్రేమ్‌కుమార్, చిట్టిబొమ్మ శ్రీను, కక్కిరాల రాము, కక్కిరాల చక్రి, బొంతు రవితేజ, ఎంపీడీఓ మంగతయారు, తహసీల్దార్ ఎలీషా, సీడీపీఓ తులసి, ఏపీఎమ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక పార్కుతో.. యువత అభివృద్ధి

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తలారి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: పారిశ్రామిక పార్కు ఏర్పాటుతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువత ఉన్నత స్థితికి చేరడం ఖాయమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని జి.కొత్తపల్లిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలని గత అసెంబ్లీ సమావేశాల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాను కోరినట్టు చెప్పారు. దీనిపై వెంటనే ఆయన జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. జగనన్న బడుగు వికాశం పేరుతో ఏపీఐఐసీ ద్వారా 100 ఎకరాల భూమిని పరిశ్రమల స్థాపనకు కేటాయించడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే తలారి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం, జి.కొత్తపల్లిలో పరిశ్రమల పార్కు ఏర్పాటుకు భూమి కేటాయించడం హర్షణీయమన్నారు. పరిశ్రమలు స్థాపించుకునే వారికి 40 శాతం సబ్సిడీపై రుణాలు కూడా అందిస్తామన్నారు. ఈ ప్రాంతంలో జీడిపప్పు, సిరామిక్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇండస్ట్రీయల్ ఏరియాను దృష్టిలో పెట్టుకుని దూబచర్ల నుంచి జి.కొత్తపల్లి వరకు త్వరలో 4 లైన్ల రహదారిని నిర్మిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి కోసమే జగనన్న బడుగు వికాశాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఓసీలను సైతం ప్రోత్సహించి, పరిశ్రమల స్థాపనకు భూములు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొండాడ మోహిని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ తదితరులున్నారు.

కుమార్తె కనిపించడం లేదని..

జంగారెడ్డిగూడెం : తన కుమార్తె కనిపించడం లేదని ఎస్.నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.సాగర్ బాబు తెలిపారు. పట్టణానికి చెందిన ఎస్.నాగబాబు, అతని భార్య కూలీ చేసుకుని జీవిస్తున్నారన్నారు. బుధవారం డ్వాక్రా సొమ్ములు కట్టడానికి బ్యాంకు వెళ్లి వచ్చేసరికి ఇంటి వద్ద ఉన్న కుమార్తె మౌనిక కనిపించలేదన్నారు. అలాగే నాగబాబు సెల్‌ఫోన్‌కు నాకు పెళ్లి ఇష్టం లేదు, వేరొకరిని పెళ్లి చేసుకుంటున్నానని మెసేజ్ వచ్చిందన్నారు. దీంతో నాగబాబు ఫిర్యాదు చేశాడని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు...

జంగారెడ్డిగూడెం రూరల్ : తల్లి మందలించిందని ఇంటి నుంచి వెళ్లిపోయిన అల్లూరి మానసను పోలీసులు క్షేమంగా తల్లితండ్రులకు అప్పగించారు. లక్కవరం ఎస్సై దుర్గా మహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం 9వ తరగతి చదువుతున్న లక్కవరానికి చెందిన మానస ఈనెల 3న ఇంటి నుంచి వెళ్లిపోయింది. తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మానస హైదరాబాద్ వెళ్లింది. అక్కడ నుంచి విజయవాడ వెళ్లడంతో ఆచూకి తెలుసుకున్న పోలీసులు మానసను బుధవారం తల్లితండ్రులకు అప్పగించారు.

ఎస్సై నాగేశ్వరరావుకు సన్మానం



టి.నరసాపురం పోలీస్‌స్టేషన్‌లో పదోన్నతి పొందిన నాగేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

టి.నరసాపురం : ఎస్సైగా పదోన్నతి పొందిన కె.నాగేశ్వరరావును బుధవారం టి.నరసాపురం పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి సీఐ బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో నాగేశ్వరరావు పనిచేశారన్నారు. ఎస్సై కె.సతీష్‌కుమార్ మాట్లాడుతూ టి.నరసాపురం పోలీస్‌స్టేషన్‌లో గత నాలుగున్నరేళ్లుగా ఏఎస్సైగా నాగేశ్వరరావు విధులు నిర్వహించారని, ఆయన ఎస్సైగా పదోన్నతిపై భీమవరం వెళుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సతీష్‌కుమార్‌తో పాటు సిబ్బంది నాగేశ్వరరావును పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

సమ్మెటివ్ ఎగ్జామ్స్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం : సమ్మెటివ్ పరీక్షలు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రారంభమయ్యాయి. 6, 8, 10 తరగతుల విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు, 7, 9 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 4.45 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు ఈ నెల 10 వరకు జరగనున్నట్లు ఎంఈవో బి.రాముడు తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



పోలవరంలో విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ కె.లతాకుమారి

పోలవరం రూరల్ : పోలవరం సబ్‌డివిజన్ పరిధిలో ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కె.లతాకుమారి హెచ్చరించారు. పోలవరం రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఇచ్చిన ఆదేశాల మేరకు కోడిపందేలు, గుండాట, జూదాలు వంటి అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిత్యం మండల స్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే పందేల నిర్వహణకు సంబంధించి నిర్వహణదారులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఇప్పటికే 20 మందిపై బైండోవర్‌కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. యువతను కోడిపందేలు, జూదాలు వంటి వాటికి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా యువతకు ప్రత్యేకంగా సంస్కృతి, సాంప్రదాయలతో కూడిన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. తహసిల్దార్ బి.సుమతి, సీఐ కె.విజయ్‌బాబు, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసబాబు, ఎస్సై ఎస్.పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ కె.స్లీవజోజి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కోడి పందేలపై రెవెన్యూ, పోలీసు అధికారుల సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం మండలంలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా కోడి పందేలు జరుగుతున్నట్లయితే రెవెన్యూ అధికారులకు గానీ, పోలీసు, సచివాలయ సిబ్బందికి గానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజలంతా ఈ సంక్రాంతి పండుగను కోడి పందేలకు వెళ్లకుండా తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని జంగారెడ్డిగూడెం సీఐ బాల సురేష్ బాబు సూచించారు. జంగారెడ్డిగూడెం, లక్కవరం, తడికలపూడి ఎస్సైలు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : వివాహిత ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదుచేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. వివరాల ప్రకారం సుందరపల్లి పోశీరత్నం, ఏలూరుకు చెందిన వెంకట సత్యనారాయణలకు 2010లో వివాహమైంది. వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. వివాహ సమయంలో 8 కాసుల బంగారం,రూ.6.50లక్షలు, ఇంటి సామాగ్రి ఇచ్చారు. సత్యనారాయణ మద్యానికి బానిసై అప్పులు చేస్తూ ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. పెద్దలు మందలించినా అతను మారలేదు. ఇటీవల బుట్టాయగూడెం-1 సచివాలయంలో పోశీరత్నానికి మహిళా పోలీసుగా ఉద్యోగం వచ్చింది. ఆ ఉద్యోగం చేసుకుంటూ సత్యనారాయణతో కాపురం కొనసాగిస్తోంది. అయితే అతను డిసెంబర్ 2వ తేదీన మద్యం సేవించి వచ్చి రూ.10 లక్షలు తీసుకురమ్మని ఆమెను శారీరకంగా హింసించాడు. దీంతో సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని పోశీరత్నం ఫిర్యాదు చేసింది.

అసంఘటిత రంగ కార్మికులకు పనిభద్రత కల్పించాలి



జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్న హమాలీలు

జంగారెడ్డిగూడెం : అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ డిమాండ్ చేశారు. బుధవారం జంగారెడ్డిగూడెం మసీద్ సెంటర్‌లో హమాలీ వర్కర్ల జనరల్ బాడీ సమావేశం తానిగడప వెంకటేశ్వర అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కేవీ రమణ మాట్లాడుతూ ఈనెల 8న ఇఫ్టూ జంగారెడ్డిగూడెం డివిజన్ మహాసభ స్థానిక ధర్మన్న స్మారక భవనంలో జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అసంఘటితరంగ కార్మికులకు పని భద్రతతో కూడిన చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప్పాటి దాసు, బొబ్బిలి సూరిబాబు, ముప్పిడి శంకర్, యండ్రపాటి శ్రీను, ముప్పిటి వెంకటేశ్వరరావు, మద్దిపాటి సత్యనారాయణ, మద్దిపాటి లక్ష్మయ్య, కొత్తూరు శ్రీను, కంకిపాటి అంజి పాల్గొన్నారు.